చాప్రా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు
అరగంట నిలిచిన రైలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : చాప్రా నుంచి చెన్నయ్ వెళుతోన్న గంగా - కావేరి ఎక్స్‌ప్రెస్ రైల్లో మంటలు చెలరేగాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో చాప్రా నుంచి చెన్నయ్ సెంట్రల్‌కు వెళుతోన్న ఎక్స్‌ప్రెస్ నెల్లూరు స్టేషన్ దాటి మనుబోలు రైల్వేస్టేషన్ సమీపం రాగానే ఇంజన్ వెనుక భాగంలోని బోగిలో పొగలు వచ్చాయి. అక్కడ విధులు నిర్వహిస్తున్న గ్యాంగ్ మ్యాన్ గుర్తించి మనుబోలు స్టేషన్‌కు తెలిపారు.ప్రయాణికులు గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రైలు సిబ్బంది అప్రమత్తమై మనుబోలు- చెర్లోపల్లి వద్ద నిలిపేశారు. బోగి కింద బాగంలో బ్రేక్ పట్టివేయడంతో రాపిడి కారణంగా చిన్నపాటి మంటలు వచ్చి పొగలు వచ్చినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ఈ సంఘటనతో ప్రయాణికులు భయాందోళనలు చెందారు. సిబ్బంది వెంటనే మరమ్మతులు చేశారు. అరగంట తరువాత రైలు చెన్నయ్ బయల్దేరి వెళ్లింది. ఎలాంటి నష్టమూ, ప్రమాదం జరగలేదని అధికారులు తెలిపారు.

మరమ్మతులు చేపడుతున్న రైల్వే సిబ్బంది

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

కొడవలూరులో మఆట్లాడుతున్న నాయకులు

సంగంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-కొడవలూరు

ఆదాని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అలా చేయకుంటే ప్రజలే మిమ్మల్ని రద్దు చేస్తారని సిపిఎం సీనియర్ నాయకులు గోనె.దయాకర్ పేర్కొన్నారు. కొడవలూరు మండలం, గండవరం సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు ట్రూఅప్ ఛార్జీలకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ ముఖ్యమంత్రి లోకేష్ యువగళం యాత్రలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమన్నారు. తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ట్రూ అప్ ఛార్జీల ద్వారా ప్రజలపై అధిక విద్యుత్ ఛార్జీలు భారం మోపుతున్నారన్నారు.అదానికి విద్యుత్ కంపెనీ కట్టబెట్టకుండా ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష నిర్వహించి ప్రజలకు అనుకూలంగా విద్యుత్ ఛార్జీలు నిర్ణయించాలన్నారు. గతంలో విద్యుత్ పోరాటాల ద్వారా చంద్రబాబు నాయుడు చంద్ర మాన్యాలకు వెళ్ళాడని ఆయన గుర్తు చేశారు. ఈరోజు సంవత్సరం గడిచిన తర్వాత కూడా ప్రీపెయిడ్ మీటర్లు కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం దీనికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్రంలో భారీ ఎత్తున దారుణాలు రాష్ట్ర ప్రభుత్వం దాని మీద శ్రద్ధ పెట్టి పరిష్కారాన్నికి ముందుకు రావడం లేదన్నారు. ఆనాడు విద్యుత్ పోరాటం ద్వారానే చంద్రబాబు నాయుడు చంద్రగిరి మాన్యాలు పట్టాల్సి వచ్చిందన్నారు. ఈరోజు తిరిగి మళ్లీ అటువంటి ఉద్యమం జరగబోతోందని తెలిపారు. విజయవాడ నగరాల్లో చాలా పెద్దఎత్తున ప్రజలు ముందుకు వచ్చి ఆందోళన చేస్తున్నారన్నారు. అందుకని ఈరోజు ప్రజలు తిరగబడకుండా ఉంటే మనం వ్యతిరేకించుకుంటే మనపై మరింత విద్యుత్ భారాలు పడతాయని తెలిపారు. సిపిఎం చేస్తున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వామి కావాలన్నారు. ఆ దానికి విద్యుత్ సంస్థను కట్టబెట్టకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సక్రమ నిర్ణయాలు చేయకపోతే ప్రజల ఆగ్రహానికి గురవుతారని, ప్రభుతంపై పోరాటాలు ఆందోళనలు చేపట్టడాని సిపిఎం వెనుకాడదన్నారు. ఈ సందర్భంగా మండలం సిపిఎం కార్యదర్శి మహబూబ్ బాషా మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూలోకం కాంతారావు, మా భాషా, దేవానందం, రవి, నాగమ్మ సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం

మండలంలోని వెంగారెడ్డిపాలెం సబ్‌స్టేషన్ ఎదుట శుక్రవారం స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు పోరుబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలో బాగున్న కరెంటు మీటర్ను తొలగించి ఆదాని కంపెనీ వారు స్మార్ట్ మీటరు బిగించడానికి వస్తున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల నష్టాలు ప్రమాదాలు గుర్తించండి ఆదిలోనే అడ్డుకోండి వీరు బిగించే మీటరు సెల్‌ఫోన్‌కు లింకు చేస్తారని, ముందుగానే డబ్బులు చెల్లించాలని, రీఛార్జి చేయించుకోవాలని, ఇంటికి వచ్చి రీడింగ్‌గా తీయరని బిల్లులు ఇవ్వరని, ఆన్‌లైన్లోనే అదాని కంపెనీని రీడింగ్ చూస్తుందన్నారు. ఆన్‌లైన్లో బిల్లులు పంపుతుందన్నారు. సమాధానం చెప్పే నాధుడు ఉండడని, మన డబ్బే రోజు కట్టే అవుతుందని, పగలు ఒక రేటు.. రాత్రి ఒక రేటు.. ఉంటుందని, ఏనాడూ లేని విధంగా అధిక కరెంటు వాడే సమయం రాత్రి 6 నుండి 10 గంటల వరకు అధిక రేట్లు వసూలు చేస్తారంటే పగలు ఒక రేటు రాత్రి ఒక రేటు ఎప్పుడు పడితే అప్పుడు రేట్లు పెంచవచ్చన్నారు. వారి వద్ద ఉండే మన డబ్బులు మించి మినహాయించుకుంటారని, మీటరు బిగించడమే కాదు పది సంవత్సరాలు పాటు నిర్వహణ బాధ్యత ఆదానిది కంపెనీకి అప్పగిస్తారన్నారు. నెమ్మదిగా విద్యుత్ రంగం మొత్తం ప్రయివేటు కంపెనీలకు చేతులకు వెళ తుందని, మన సొమ్ముతో చేసిన విద్యుత్తు లైన్లో స్తంభాలా నుండి ప్రయివేటు రంగంలోకి ఉంటుందన్నారు. నిబంధనలు మార్చేసింది దేశంలోని ప్రతి నియోజకవర్గానికి స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్రాలను ఆదేశించి విద్యుత్తు రంగం మొత్తానికి ప్రయివేటు సంస్థలకు ధారాదత్తం చేయాలని రైతులకు మీటర్లను ఆపారని, ప్రభుత్వ కార్యాలయం ఆ తర్వాత వ్యాపార సంస్థలకు మేటర్‌ను బిగించారన్నారు. ఇప్పుడు ఇళ్ళకు బిగిస్తున్నారని, వాటిని బిగించకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగవరపు శ్రీనివాసులు, సిపిఎం, బుచ్చి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, బుచ్చి టౌన్ శాఖ కార్యదర్శి బుచ్చి సంఘం పార్టీ సభ్యులు, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

క్రీడా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంధ్ర జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతేడాది 29 ఆగస్టు న జాతీయ క్రీడా దినంగా జరుపుకుంటున్న సందర్భంగా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు, జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నారు. 8వ తేదీన బాస్కెట్ బాల్, ఖోఖో, హాకీ, వాలీబాల్ క్రీడాంశాలలో 22 ఏళ్ల లోపు మహిళలు, పురుషుల క్రీడా జట్లు ఈ ఎంపికలు జరిగాయి. ఉదయం 9.00 గంటల నుండి జిల్లా క్రీడా ప్రాధికార సమస్థ ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి 305 మంది క్రీడాకారులు ఈ ఎంపికకు హాజరయ్యారు. 9వ తేదీ ఉదయం 9.00 గంటల నుండి బ్యాడ్మింటన్ క్రీడాంశాలలో క్రీడా పోటీలు,జిల్లా జట్లు ఎంపికలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

కపిర రేవతి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం పరామర్శిం చారు. తొలుత మంత్రి నారాయణ రేవతి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులతో పలు విషయాలు పై చర్చించారు. వాళ్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఆయన వ్యక్తం చేశారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

పజాశక్తి-కందుకూరు

శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా హైదరాబాద్ వాస్తవ్యులు సుంకు జనార్ధన్ ధర్మపత్ని శ్రీ నందినిల కుమార్తె ఆద్యశ్రీ సహకారంతో నిరాశ్రయులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు,కోట వెంకటేశ్వర్లు,పబ్బిశెట్టి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభలో ఎంపి వేమిరెడ్డి ప్రశ్న..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషన్ 2.0 కింద లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. పోషన్ ట్రాకర్ యాప్‌లో ఆధార్ ఆధారిత ప్రామాణికరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో నెట్‌వర్క్ సమస్య వంటి అంశాలపై ఆరా తీశారు. యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న పిల్లల ఫొటోల వల్ల పిల్లల గోప్యతపై వివరాలు కోరారు. టేక్ హోమ్ రేషన్ అమలుపై పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం నిబంధన అమలును నిలిపివేయాలని సమీక్షించాలని నిర్ణయించిందా అని వివరాలు ఆరా తీశారు. ఎంపి వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సవాళ్లను అధిగమిం చడానికి 15వ ఆర్థిక సంఘం సూచనలతో అంగన్‌వాడీ సేవలు, పోషణ్ అభియాన్ సేవలు పోషన్ 2.0 (మిషన్ పోషన్ 2.0) కింద విలీనం చేయబడ్డా యన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు. మిషన్ కింద జాతీయ ఆహార భద్రతా చట్టం షెడ్యూల్-2లో ఉన్న పోషకాహార నిబంధనలకు అనుగుణంగా పోషకాహారం అందించబడుతుందని చెప్పారు. ఈ నిబంధనలు జనవరి 2023లో సవరించబడ్డాయని, పాత నిబంధనలు ఎక్కువగా కేలరీల-నిర్దిష్టంగా ఉండేవని, అయితే, సవరించిన నిబంధనలు నాణ్యమైన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు సూక్ష్మపోషకాలను అందించేలా తీర్చిదిద్దినట్లు వివరించారు. అనంతరం జూలై1, 2025 నుండి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చామన్నారు. మాడ్యూల్ పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడిందని, లబ్ధిదారుడి స్థితిగతులను అంచనా వేసేందుకు కూడా నిర్వహిస్తారన్నారు. ఇది ఒకసారి మాత్రమే జరుగుతుందని చెప్పారు.

విమర్శలను పట్టించుకోను..

ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్

విఆర్ హై స్కూల్ పై ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేసిన విమర్శలను తాను పట్టించుకోనని అర్థంలేని ఆరోపణలని మంత్రి నారాయణ అన్నారు. విఆర్‌సి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చదివిన విఆర్‌సిని అభివృద్ధి చేస్తుంటే కొందరు ఓర్వలేక పోతున్నారని వైసీపీ నేతలపై మండిపడ్డారు. పేద పిల్లలకి అన్ని సదుపాయాలతో ఉచితంగా విద్యను అందించడమే తన లక్ష్యమన్నారు. అందులో భాగంగానే నారాయణ విద్యాసంస్థలకు చెందిన మెటీరియల్ సైతం ఇచ్చామని తెలిపారు. ఎవరెన్ని విమర్శలు చేసినా వి ఆర్ హైస్కూల్ తరహాలో అన్ని స్కూళ్లను అభివృద్ధి చేస్తానన్నారు. ఇలాంటి విమర్శలు చేస్తే 11 స్థానాల నుంచి వైసీపీ జీరోకి పడిపోవడం ఖాయమని తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి పొంగూరు నారాయణ

వాటర్‌ప్లాంటు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉలవపాడు మండలంలోని మన్నేటికోట గ్రామంలో తాగునీరు కోసం మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేశారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ పులివర్తి. బసవయ్య నా యుడు ఈ కార్యక్రమం ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందు కూరు శాసనసభ్యులు ఇంటూరు. నాగేశ్వరరావు సౌజన్యంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వి.పి.ఆర్ ట్రస్ట్ ద్వారా మిషనరీ వాటర్ ప్లాంట్ కు నిధులు సహాయం చేశారు. అదనపు నిధులు గ్రామపంచాయతీ 15వ ఫైనాన్స్ నుండి ఏర్పాటు చేయుటకు తీర్మానించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్మిరి వంశీకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గురుకులంలో పారిశుధ్యం అధ్వానం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు బాలికల గురు కుల పాఠశాలలో అతిసారా వ్యాధి ప్రబలి పలువురు విద్యార్థినులు అస్వస్థకు గురైన ఘటన జిల్లా వ్యాప్తంగా క లకలాన్ని సృష్టించిన సంగతి విధితమే. విద్యా ర్థులు డయేరియా బారిన పడేందుకు ముఖ్య కారణం గురుకులంలో క్షీణించిన పారిశుధ్యమేనని తెలిసింది. పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడం వల్లనే అతిసార ప్రబలినట్లు గురుకులం పరిసరాల ఘంటా పథంగా చెబుతున్నాయి. ప్రతి నెలా స్థానిక ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బందితో విద్యార్థులకు ఆ రోగ్య పరీక్షలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రు లు విజ్ఞప్తి చేస్తున్నారు.

మూడు నెలల్లో మరిన్ని అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-నెల్లూరు: రానున్న మూడు నెలల కాలం పరిధిలో 52 డివిజన్లోని పినాకిని పార్క్ ని పొట్టే పాలెం వరకు అభివృద్ధి పరిచి 45,, 46, 48, 49 డివిజన్ ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఘాట్ ఏర్పాటు పనులను ఆయన పరిశీలించి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంక్రీట్ వాల్ ఏర్పాటు పురోగతిలో ఉందన్నారు. అదేవిధంగా పార్కులో బోట్ షికార్ తో పాటు వాటర్ స్పోర్ట్స్ ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులన్నీ డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రంగనాయక స్వామి టెంపుల్ లో పూజారులు తెలిపిన విధంగా నీరు నిలబడకుండా ఉండే విధంగా రూ. 5 లక్షల లోపు పనులున్నాయని వాటిని సోమవారం నాటికి పూర్తి చేస్తామన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే కార్తీక్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘాట్‌ను అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

స్థానిక మూలాపేటలోని శ్రీఇరుకల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్దనున్న, చెరువు సమీప గణేష్ ఘాట్ ను అభివృద్ధి చేయాలి. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు, ఆ గణేష్ ఘాట్ అభివృద్ధి కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. త్వరలో గణేష్ చతుర్థి, వినాయక చవితి పండుగ రానుందని మంత్రికి కమిటీ సభ్యులు విన్నవించారు. పండుగ సందర్భంగా అనేక కూడళ్లలో శ్రీ విఘ్నేశ్వర స్వామి విగ్రహాలను పెట్టి పూజిస్తారని, అనంతరం ఈ గణేష్ ఘాటు వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని చేపడతారని వివరించారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

ప్రజాశక్తి- కందుకూరు

:శ్రీ కోదండ రామాలయంలోని శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయనందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయ అర్చకులు అనిల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ లక్ష్మీదేవి అమ్మవారిని చందనంతో, కరెన్సీ నోట్లతో కన్నుల పండుగగా అలంకరించారు. మద్దాలి సుబ్రహ్మణ్యం ధర్మపత్ని శశికళ కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

జెసికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గిరిజన నేతలపై 420 కేసు నమోదు
ఆర్థిక మోసం కేసు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలం, చెర్లో గాంధీ సంఘానికి చెందిన పసుపులేటి సురేష్ 2021లో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదైంది. బాధితులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందజేస్తారు. ప్రభుత్వం అట్రాసిటి కేసు కింద రూ.8.25 లక్షలు మంజూరు చేసింది. 2023 జనవరి 9న మృతుడి భార్య ఈగ మారుతమ్మ పేరుతో బ్యాంక్‌లో జమ చేశారు. 13 వతేదీ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్యతోపాటు నాయకులు ఆమెను బ్యాంక్‌కు తీసుకొచ్చారు. ఇందులో తొలుత రూ.2 లక్షలు సంఘానికి ఇవ్వాలనే డిమాండ్‌తో నెఫ్ట్ ద్వార బదిలీ చేయించుకున్నారు. మారుతమ్మకు కేవలం లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చి, మిగిలిన 7 లక్షలు సంఘం నాయకులు తీసుకున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల విషయం బయటపడడంతో బాధితులరాలు మారుతమ్మ జాయింట్ కలెక్టర్ కార్తిక్‌కు ఫిర్యాదు చేసింది. కోవూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కెసి పెంచలయ్య, ఉషాపై 420 కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఆర్థిక నేరాలకు పాల్పడి, సంఘం పేరుతో మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మారుతమ్మ, కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.



మంత్రికి సమస్యలు తెలుపుతున్న మహిళ

నేడు వర్చువల్ విధానంలో పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు :

స్థానిక 54వ డివిజన్ ప్రాంతంలోని భగత్‌సింగ్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద ప్రజలకు నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో పట్టాలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన భగత్ సింగ్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండు కళ్లుగా భావించి ముందుకు వెళ తున్నామన్నారు. రాష్ట్రం రూ. 10 లక్షల కోట్ల అప్పులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన హామీలు అమలు చేయడంలో భాగంగా సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నామన్నారు. గత 30, 40 సంవత్సరాలుగా భగత్ సింగ్ కాలనీలో ప్రజలు ఎటువంటి పట్టాలు లేకుండా జీవిస్తున్నారని, మొత్తం 1400 పట్టాలకు గాను రేపు సుమారుగా 650 పట్టాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అంతేకాకుండా చాలామందికి బ్యాంకు లోన్ తీసుకున్నట్లుగా గుర్తించారని వారందరికీ సంబంధించి రూ.144 కోట్లను ప్రభుత్వం జమ చేసిందన్నారు. మిగిలిన పట్టాలను త్వరలో అందిస్తామని తెలిపారు. ఎన్నికల్లో చేసిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆగస్టు 15 తారీకు నుంచి అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించామని అర్హత పొందిన వారికి త్వరలో ఉద్యోగ పత్రాలను అందించనున్నామని తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కమిషనర్ నందన్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకాద్రి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ 'సన్నారెడ్డి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు చిరపరిచితులు, సేవాతత్పరత కలిగిన సన్నారెడ్డి సురేష్ రెడ్డి కుమారుడు డాక్టర్ నిరంజన్ కుమార్ రెడ్డి జన్మదినం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈ రోజు కూడా కందుకూరు కోవూరు రోడ్డులో గల మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి వారి నడుమ తన పుట్టినరోజు ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా 70 మంది పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి తన సేవా గుణాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో వారి సోదరుడు మోహన్ కిషోర్ రెడ్డి, స్నేహితులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ స్వాతంత్ర్య కా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగా హర్ ఘర్ స్వచ్ఛత కార్యక్రమాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేద్దామని కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను కమిషనర్ ఆవిష్కరించారు. ఈనెల 8 నుంచి 15 వరకు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్నామని, జాతీయత, పరిశుభ్రత, పౌర బాధ్యత వంటి అంశాలపై కార్యక్రమాలను రూపొందించి పౌరులందరికీ అవగాహన కల్పించనున్నామని తెలిపారు.కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజినీరింగ్ విభాగం ఈ.ఈ రహంతు జానీ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంఇఒ మాల్యాద్రి

ఎంఇఒ-1గా కనపర్తి మాల్యాద్రి

ప్రజాశక్తి-లింగసముద్రం

మండల విద్యా శాఖాధికారి-1 గా కనుపర్తి మాల్యాద్రి మండల అభివృద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు సమక్షంలో శుక్రవారం ఉదయం విధులలో చేరారు. ఇటీవల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లను మండల విద్యాశాఖ అధికారులుగా నియమించే క్రమంలో కొండేపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్.ఏ తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న కె.మాల్యాద్రిని లింగసముద్రం మండల ఎం.ఈ.ఓ-1 గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని, అందుకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

సిఎంను కలిసిన ఎంఎల్ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం సాయత్రం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించి, వాటికి నిధులు మంజూరు చేయాలని నాగేశ్వర రావు ముఖ్యమంత్రిని కోరారు.ప్రధానంగా. కందుకూరుకు ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణపనులకు నిదులు మంజూరు చేయాని కోరారు.కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిఎంకి వివరించారు.ఉత్తర బైపాస్ రోడ్డు నిర్మాణం చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు.గతంలో సిఎం కందుకూరు పర్యటన సందర్భంగా మున్సిపాలిటీకి కేటాయించిన 50 కోట్ల నిధులు, వాటి అభివృద్ధి పనుల గురించి చంద్రబాబు నాయుడికి వివరించారు.గుడ్లూరు మండలం చినలాటరిపి వద్ద హార్టికల్చర్ కాలేజీకి శాశ్వత భవనాల కోసం నిధులు మంజూరు చేయమని ముఖ్యమంత్రిని కోరారు.శాశ్వత భవనాలు లేనందున అద్దె భవనాలలో కాలేజి నడుస్తున్న విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని నాగేశ్వరరావుకు హామీ ఇచ్చారు.కందుకూరు నియోజకవర్గ సమస్యలపై ఎంఎల్ఎ నాగేశ్వరరావు ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇచ్చారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

రానున్న మూడు సంవత్సరాల వ్యవధిలో దేశంలో ఎక్కడా లేనివిధంగా డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం అల్లీపురం తొమ్మిదో డివిజన్లో ఉన్న డంపింగ్ యార్డ్ ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం అక్టోబర్ 2-2024న స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2,2025 నాటికి ఆంధ్రప్రదేశ్ ను చెత్త విముక్త గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకున్నా మన్నారు. గత ప్రభుత్వం 85 లక్షల చెత్తను వారసత్వ సంపదగా ఉంచి పోయిందన్నారు. రాష్ట్రంలో ఉన్న 123 మున్సిపాలిటీల పరిధిలో ఉన్న చెత్తను తొలగించేందుకు టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. ఇప్పటివరకు 67 లక్షల టన్నుల చెత్తను తొలగించామని తెలిపారు. నగరంలో రెండు డంపింగ్ యార్డ్స్ ఉన్నాయని, ఒకటి అల్లీపురం వెళ్లే రహదారికి సమీపంలో యార్డ్‌లోని చెత్తను సెప్టెంబరు చివరి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. అదే విధంగా దొంతాలి ప్రాంతంలో ఉన్న డంపింగ్ యార్డ్‌లో పనులు జరుగుతున్నాయని, అక్కడ ఉన్న చెత్తను తొలగించి అక్టోబరు రెండు నాటికి చెత్తను తొలగించే చర్యలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, రెవెన్యూ డివిజన్ అధికారి అనూష, మండల రెవెన్యూ అధికారి రఫీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

వైసిపి నాయకుడు అనూప్‌రెడ్డి అరెస్టు

ప్రజాశక్తి-కోవూరు

వైసిపి మండల అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్ రెడ్డిని పోలీసులు రాత్రి అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు..అనూప్‌రెడ్డి భార్యను హైదరాబాద్ వెళ్లేందుకు జాతీయ రహదారి సమీపంలో ఉన్న చౌదరి పెట్రోల్ బంకు వద్ద బస్సు ఎక్కించారు .అక్కడనుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో నెల్లూరు ఐడి పార్టీ పోలీసులు అనూప్‌రెడ్డిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15వ వార్డుకు చెందిన దివ్యాంగురాలు కొమరగిరి రమణమ్మకు డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్టు చైర్మన్, ఎస్ వి ప్రజా వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రణీత్ ట్రస్టు ద్వారా నిత్యావసరాలను అందచేశారు. శుక్రవారం కొమరగిరి రమణమ్మ నివాసానికి వెళ్లిన ట్రస్టు సభ్యులు తోడేటి అశోక్, రహింలు రూ.6వేలు విలువ చేసే నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా కొమరగిరి రమణమ్మ మాట్లాడుతూ "డాక్టర్ ప్రణీత్" గత ఆరు సంవత్సరాలు తమ కుటుంబాన్ని ఆదుకుంటున్నారని తెలిపారు. నిత్యావసరాలు, మందులు అందచేసి తమను ఆదుకుంటున్నారని, వారి కుటుంబానికి దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, తదితరులున్నారు.

ధ్వంసమైన గతప్రభుత్వంలో వేసిన శిలాఫలకం

శిలాఫలకాల ధ్వంసం హేయం

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి నియోజకవర్గంలో తుమ్మలపెంటలో వైసిపి ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ పథకానికి సంకుస్థాపన సందర్భంగా వేసిన శిలాపాలకాలను కూల్చి వేయడం హేయమైన చర్యని బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన సత్రం, ఇప్పుడు తుమ్మలపెంటలో వేసిన శిలాఫలకాలను శిథిలం చేస్తున్నారని తెలిపారు. టిడిపిలో పాలనలో జరుగుతున్న అరాచకాలు ఒక్కసారి ఆలోచించండి అని, మేధావుల మౌనం ఉండటం మంచిది కాదు అని, జర్నలిస్ట్ సోదరులారా ఆలోచించండి.. ఈ ప్రభుత్వంలో పరిపాలన ఎలా ఉందో, కావలిలో ఏమి జరుగుతుందో కావలి నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారి పై పడమర వైపు హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఆత్మకూరు నుండి బద్వేల్ వైపు ద్విచక్ర వాహనంలో వెళుండగాగుర్తు తెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు కాగాచికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అలఘునాథ స్వామి గ్రామోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రీ శ్రీదేవి భూదేవి సమేత అలఘునాథ స్వామి గ్రామోత్సవం గురువారం రాత్రి ఆత్మకూరు పట్టణంలోని అలాగనాథ స్వామి ఆలయం వద్ద నిర్వహించారు. కోలాట భజనల, మంగళ వాయిద్యాలు డీజే డ్రమ్స్ మధ్య శ్రీ శ్రీదేవి భూదేవి అలఘునాథ స్వామివారు పురవీధులలో విశేష భక్తజన సమూహమునందు ఊరేగింపుగా బయలుదేరి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి సమస్త కోటి జీవనవలి మునుగోడుకు దారి చూపించుటకు పయనమై భక్తులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి గ్రామోత్సవానికి విచ్చేసిన భక్తులకు కోలాట భజన బృందాలకు అన్నప్రసాద కార్యక్రమంను నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఏర్పాటు చేశారు.

జోరుగా గంజాయి విక్రయాలు..

ప్రజాశక్తి-కోవూరు

ఒకప్పుడు బహిరంగంగా చర్చించేందుకు కూడా భయపడే అంశం. ఇప్పుడు నగర వీధుల దగ్గర నుంచీ కళాశాల క్యాంపస్‌ల వరకు విస్తరించి యువతను తన మత్తు వలలో ఇరుక్కోస్తోంది. గంజాయి చిన్న వయసులోని కుతూహలం, మిత్రుల ఒత్తిడి, 'మరోసారి చూద్దాం, ఏమవుతుందో' అనే సైకలాజికల్ ఆలోచనలు ఇవన్నీ కలిపి ఎంతో మంది యువకులను గంజాయి వినియోగం వైపు లాక్కెళ్తున్నాయి. చివరికి అది వారి జీవితాలను నాశనం చేసే దారిలో నెట్టేస్తోంది. కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం, గంగవరం, గుమ్మల్లదిబ్బ, పడుగుపాడు, నదలగుంట, తదితర గ్రామాల్లో గంజాయి విపరీతంగా హల్చల్ చేస్తుంది. అందుకు ప్రధాన కారణం సమీపంలో పలు ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు అధికంగా ఉన్నాయి. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి అమ్మకందారులు అక్కడకి వచ్చి విద్యార్థులకు అమ్మడం చేస్తున్నారు. ఎవ్వరికీ అనుమానం రాకుండా చిన్నపాటి బట్టి కొట్టులను అవశాలుగా ఏర్పాటు చేసుకొన్నారు.

ప్రభుత్వ, పోలీస్ చర్యలు

తాజాగా జిల్లా పోలీస్ విభాగం గంజాయి సరఫరా, వినియోగం అరికట్టేందుకు ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసింది. స్కూల్‌లు, కాలేజీల వద్ద స్పెషల్ స్క్వాడ్ పర్యటిస్తుంది. ఇప్పటికే అనేక మంది యువకులు అరెస్ట్ అయ్యారు. "మత్తు వస్తువులు కేవలం ఆరోగ్యాన్నే కాదు, కుటుంబాలను, సమాజాన్ని కూల్చేస్తాయి" అని జిల్లా ఎస్‌పి హెచ్చరిస్తున్నారు. పరిష్కారం దిశగా విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు, సైకాలజికల్ వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా గంజాయి మత్తు వెనుక దాగి ఉన్న ప్రమాదాలను చెప్పాలి. మత్తు బానిసైన యువతకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్లు, రీహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. తల్లిదండ్రుల జాగ్రత్తలు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ, స్నేహపూర్వకంగా వారితో మాట్లాడాలి.

ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్

ప్రజలు సమాజంలో బాధ్యతగా ఉండాలి. మత్తు సరఫరా చేయడాన్ని గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. గంజాయి మాయలో పడిన యువత కేవలం తన జీవితాన్ని మాత్రమే కాదు, సమాజ భవిష్యత్తును కూడా నాశనం చేస్తుంది. ఇది ఒక మనిషి సమస్య కాదు మన సమాజం మొత్తానికి సవాలు. అందుకే, ప్రతిఒక్కరూ కలిసికట్టుగా గంజాయి వ్యతిరేకంగా పోరాడితేనే మార్పు సాధ్యం అవుతుంది.

నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- కెవిపిఎస్ జిల్లా కమిటీ

ప్రజాశక్తి-బిట్రగుంట



మాట్లాడుతున్న లాయర్ పచ్చ కిరణ్

బోగోలు మండలంలోని తెల్లగుంట దళితవాడపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ పేర్కొంది. ఈ ఘటనపై కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ తెల్లగుంట దళితవాడకు చెందిన బొందు.వంశీ సిద్ధనపాలెం గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారని, వీరు రక్షణ కల్పించాలని నెల్లూరు ఎస్‌పిని ఆశ్రయించడంతో ఇరు కుటుంబాలను పిలిచి బైండోవర్ చేసుకున్నప్పటికీ సిద్ధనపాలెంకు చెందిన 40మంది యాదవ యువకులు తెల్లగుంట దళితవాడకి చెందిన 7 కుటుంబాల వారిపై దాడి చేసి అడ్డుపడ్డ మహిళలను కూడా వదలకుండా తీవ్రంగా గాయపరిచారన్నారు. ఘటన జరిగి 6 రోజులు అవుతున్నప్పటికీ ఘటనలో పాల్గొన్న ముగ్గురి ద్విచక్ర వాహనాలను పట్టించినప్పటికీ దళితవాడపై దాడి చేసిన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. కావున నిందితులపై అట్రాసిటీస్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యువ లాయర్లు పచ్చ కిరణ్, గంప సుధీర్, ప్రసాద్, కావలి కెవిపిఎస్ నాయకులు కె.జాన్, తదితరులు పాల్గొన్నారు.

శంకర తీర్థం భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

శంకర తీర్థం భవనం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

కావలి పట్టణంలోని పాత శివాలయం వద్ద నూతనంగా నిర్మించిన శివ శంకర తీర్థం, అపర కర్మ క్రతు భవనాన్ని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉండే వ్యక్తులు చనిపోయినప్పుడు వారి మృతదేహాన్ని ఆ ఇంటి యజమాని ఆ ఇంటి వద్ద ఉంచడానికి లేకుండా చేసేవారని, వారికి సరైన ఒకవేదిక లేక పడుతున్న ఇబ్బందులు కూడా తాను గుర్తించి ఒక భవనాన్ని నిర్మిస్తానని ఎన్నికల ముందు హామీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను తలచిన కార్యం శివుని ఆజ్ఞతో ఎంతోమందిదాతల సహకారంతో ఈరోజు ఒక పెద్ద భవనం ఏర్పడటం జరిగిందని తెలిపారు. మృతదేహాన్ని ఉంచుకోవడం, కర్మ క్రతువులు నిర్వహిం చుకోవడం వంటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన దాతలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మున్ముందు మరెన్నో నిర్వహించి కావలి ప్రజలకు మేలుచేకూర్చాలని, ఇలాంటి కార్యక్రమాలకు తగిన సహకారం అందించేం దుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎంఎల్ఎ తెలిపారు. దాతలను ఈ సందర్భంగా ఎంఎల్ఎ శాలువాలతో సత్కరించారు.

అశ్లీల నృత్యాలను నిషేధించాలి

ప్రజాశక్తి-కావలి

వినాయక చవితి పండుగ సందర్భంగా, ప్రతిరాత్రీ, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనలు మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింభించేలా ఉండాలి కానీ, ప్రతి యేడాది వివిధ విగ్రహ కమిటీలు వినాయక చవితి సాంస్కృతిక కార్యక్రమాల్లో "అసభ్య అశ్లీల రికార్డింగ్ నృత్య ప్రదర్శనలు నిర్వహించడం పరిపాటి అయింది. ఈ యేడాది ప్రభుత్వాధికారులు పోలీసు ఉన్నతాధికారులు వినాయక ఉత్సవాల సందర్భంగా రికార్డింగ్ డ్యాన్సులను ఏర్పాటు చేయకుండా ముందే నిషేధాజ్ఞలు జారీ చేయవలసిందిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, మహిళా సామాజిక కార్యకర్త చాకలకొండ శారద ప్రకటనలో కోరారు. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింభించే ప్రదర్శనలు మాత్రమే ఉండాలని ఉత్సవ కమిటీలకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మద్యపానం చేసి వచ్చి ఉత్సవ ప్రదేశాల్లో అల్లరి చేయకుండా, విపరీతమైన శబ్దకాలుష్యం కలిగించే బాణసంచా కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేశారు. కావలి ఆర్‌డిఒ, డిఎస్‌పి ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవా ల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

పలు కార్యక్రమాల్లో ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా కావలి గ్రామ దేవత కలుగోళ శాంభవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో జరుగుతున్న సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను ఆయన తిలకించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలోని విజయదుర్గ ఆస్థానపీఠంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన వృద్ధాశ్రమానికి ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. వృద్ధాశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆస్థానపీఠ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఆస్థాన పీఠంలోని అమ్మవారిని దర్శించుకున్నారు. రాజువారి చింతలపాలెంకు చెందిన చేజర్ల కోటిలింగం - వెంకట శేషమ్మ దంపతుల కుమార్తె అపర్ణ నలుగు కార్యక్రమం రాజువారిచింతలపాలెంలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. రాజువారి చింతలపాలెంకు చెందిన పంకు తాతయ్య కుమారుడు మణిదీప్ ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ శుక్రవారం వారి నివాసానికి చేరుకొని మణిదీప్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కావలి రూరల్ మండలం రుద్రకోటలో భూలక్ష్మి, శ్రీలక్ష్మి నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. దేవుని ఆశీస్సులతో గ్రామం చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కోవూరు

రేషన్ బియ్యం పట్టుకున్న అధికారులు

కోవూరు మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు చెక్ పెట్టారు. ముంబయి జాతీయ రహదారి సాలుచింతల సెంటర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఆత్మకూరు వైపు నుంచి కోవూరు దిశగా వస్తున్న వాహనాన్ని సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ బాలకోటమ్మ, కోవూరు ఎస్‌ఐ రంగనాథ్ గౌడ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఆపి తనిఖీ చేసింది. తనిఖీలలో వాహనంలో మొత్తం 190 బస్తాల రేషన్ బియ్యం దొరకడంతో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతసాగరం నుంచి కోవూరు మండలంలోని ఒక రైస్ మిల్లుకు ఈ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గూఢసమాచారం రావడంతో ముందస్తుగా ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తర్వాత వాహనాన్ని కోవూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి, బస్తాలను నిశితంగా పరిశీలించారు. పరిశీలనలో ఇవి పౌర సరఫరా శాఖకు సంబంధించిన రేషన్ బియ్యమని తేల్చారు. ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లయిస్ గోదాముకు తరలిస్తున్నట్లు బాలకోటమ్మ తెలిపారు. రేషన్ బియ్యం పేదల కోసం ప్రభుత్వం అందిస్తోంది. దాన్ని మధ్యలో దారి మళ్లించడం చట్టపరంగా నేరమని, ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ సిబ్బంది, కోవూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మాట్లాడుతున్న నాయకులు

మంగళకట్ట జగనన్న కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని మంగళకట్ట కాలనీలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి కాలనీలో వరదనీరు చేరి ఆ ప్రాంతవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు శుక్రవారం అక్కడికి చేరుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. కొద్దిపాటి వర్షానికి వరద నీరు చేరడంతో డ్రెయినేజీ, విద్యుత్ దీపాలు సమస్యలు తలెత్తగా కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇళ్ల చుట్టూ వరద నీరు చేరడంతో విష సర్పాలు అక్కడికి చేరుతున్నాయని ప్రజలు భయంతో ఉన్నారని కాలనీవాసులు ఆయనకు తెలియజేశారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజతో మాట్లాడి సమస్యలను అధికారులకు తెలియజేసి వెంటనే మౌలిక సదుపాయాలు సమకూరుస్తామని కాలనీవాసులకు ఆయన భరోసాఇచ్చారు. కార్యక్రమంలో 18వ వార్డు ఇన్‌ఛార్జ్ దొడ్ల కోదండరామిరెడ్డి, ఇప్పగుంట సుధాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గుంతలమయంగా ప్రధాన రహదారి

ప్రజాశక్తి-బిట్రగుంట

గుంతలమయంగా మారిన ప్రధాన రహదారి

కప్పరాల తిప్ప నుండి బోగోలు బజాజ్ సెంటర్‌కు వచ్చే ప్రధాన రహదారి నందు గురువారం రాత్రి కురిసిన వర్షానికి గుంటల్లో వర్షం నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోగోలు బజారు వాటర్ సర్వీస్ సర్వీస్ సెంటర్ ముందు ఉన్న రోడ్డు, 144 రైల్వే గేటు లక్ష్మీ స్వీట్ అంగడి ముందు, రెడ్డమ్మ టీ స్టాల్ అంగడి ముందు ఉన్న రోడ్డులో గుంటలు పడి వర్షపు నీరు చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే రోడ్డుపై నడిచే పరిస్థితి లేదని ప్రజలు వాపోతున్నారు. జాతీయ రహదారిన వచ్చే పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో కార్మికులు వాహనదారులు గుంటల్లో పడి వాహనాలు తొందరగా చెడిపోతున్నాయని తెలిపారు. కడపకు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు నడుస్తూ ఉంటాయి. ప్రధాన రహదారిలో గుంటల్లో నీరు చేరి పాదచారుల మీద దుకాణదారులోకి నీరు పడుతున్నాయని దుకాణదారులు వాపోతున్నారు. రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతివతమ్మ ఆలయంలో టిడిపి నాయకుల సందర్శన

ప్రజాశక్తి-సంగం

సంగంలోని పాకనాటి పతివ్రతమ్మ ఆలయాన్ని టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు సందర్శించారు. పాకనాటి పతివ్రతమ్మ ఆలయం పురాతనమైన ఆలయం కావడంతో ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు మంత్రి ఆనం రామాయణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే దేవాదాయశాఖ సర్వ శ్రేయోనిది నుంచి ఆలయ అభివృద్ధికి రూ.5లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ పత్రాన్ని టిడిపి నాయకులు ఆలయ పూజారికి అందజేశారు. సంగం మండలంలో తొమ్మిది ఆలయాల అభివృద్ధికి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఒక్కొక్క ఆలయానికి రూ.5లక్షల వంతున రూ.45 లక్షల నిధులు మంజూరు చేశారని టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా మండలంలో 8 ఆలయాలకు ధూపదీప నైవేద్యం కింద రూ.10వేలు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా తక్కువ ఆదాయం ఉన్న ఆలయాల అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ త్రీ మెన్ కమిటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, సంఘం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి మాగం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిల్ అందజేస్తున్న నాయకులు

ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని జనసేన మండల అధ్యక్షుల సయ్యద్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో విపిఆర్ ఫౌండేషన్ సహాయ సహకారాలతో, వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేసినట్లు వ్యాఖ్యానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎఎస్‌పేటలోని విజయలక్ష్మి, షేక్ మహబూబ్ బాషా, షేక్ అస్మతునిస అను ముగ్గురికి ఎలక్ట్రికల్ మోటారైజ్డ్ ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దాడి.భాను కిరణ్, ఆత్మకూరు రూరల్ అధ్యక్షులు ప్రత్తిపాటి ప్రవీణ్, టౌన్ నాయకులు గడ్డం వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ ఫిరోజ్ బాషా, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు, తిమ్మారెడ్డిపల్లె, రొంపిదొడ్ల సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలలో 33 కె.వి. లైను మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్కో ఏఈ కుదుష్ భాషా తెలిపారు. ప్రజలు, రైతులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రెండవ శనివారం వారం కారణంగా బోగోలు మండల పరిధిలో ఉన్న చెంచులక్ష్మీపురం, జక్కపల్లి గూడూరు, వడ్డీ పాలెం, ముంగమూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల, లైన్ల మీద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు 33 కె.వి. లైన్‌లో ఇన్సులేటర్ లు మారుస్తున్నందున శనివారం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని బోగోలు మండల విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జడ రాయ తెలిపారు.

పలుచోట్ల వరలక్ష్మీవ్రతం కార్యక్రమాలు

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు గ్రామంలో వెలసి వున్న శ్రీ ఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల హెూమాలు, పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అనంతరం పొంగళ్ల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తిరునాళ్ల కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పూజారులు చెప్పిన విధంగా లక్ష్మీదేవికి ఫల పుష్పాలను సమర్పిస్తూ కలశానికి నూతన వస్త్రాన్ని చుట్టి దానిపై కుంకుమ, పసుపు, గంధంను చల్లుతూ పూజారితో కలిసి మంత్రాలు చదువుతూ భక్తితో అమ్మవారిని పూజించి వరలక్ష్మీ వ్రతంను ఆచరించారు. వరాలిచ్చే తల్లి వరలక్ష్మి దేవి వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్టలు నియమాలు మడులు అవసరం లేదు నిచ్చడమైన భక్తి ఏకగ్రీవత ఉంటే చాలు వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షాలు కలిగి అష్టైశ్వర్య లభిస్తాయని పురాణాలు చెబుతారు. అంతేకాకుండా సకల శుభాలు కలుగుతాయి. స్త్రీలు సుదీర్ఘకాలం సుమంగళీగా ఉండేందుకు ఈ వ్రత ఆచరించడం తప్పనిసరి.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే వింజమూరు కొండపై వెలసి ఉన్న శ్రీ వింజ పరమేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకంలో జరిగినవి. అనంతరం అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు ప్రత్యేక పూలు అలంకరణలో అమ్మవారిని ఆలయం చుట్టూ పల్లకిలో ప్రదర్శనలు చేయించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని పెద్ద అబ్బీపురం గ్రామపంచాయతీలో వెలసియున్న శ్రీ సీతారామ స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పండుగను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని వ్రతాన్ని ప్రధాన అర్చకులు మల్లవరపు ఫణిదర్ చెప్పిన విధానం ప్రకారం వ్రతాన్ని పూర్తిచేసుకుని, అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదములను, స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న బీలకుట క్షేత్ర శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. వరలక్ష్మివ్రతం ప్రత్యేక పూజలు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈ సత్యనారాయణ చార్యులు, వేదగిరి లక్ష్మీ నరసింహచార్యులు, కళ్యాణ్ చక్రవర్తి, దేవస్థానం సిబ్బంది ప్రభాకర్, ఉభయకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : కామాక్షీదేవి సమేత సంగమేశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం పూజలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని విశేష పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

డాక్యుమెంట్లు పోయినవి

మార్కాపురం హైమావతి @ హేమావతి, భర్త భక్తవత్సలం, డోర్ నెం.15, భీమన గార్డెన్ వీధి, ఆళ్వార్‌పేట, తైనాంపేట, చెన్నై-18, తమిళనాడు స్టేట్. తేది: 1-8-2025 న నా ఒరిజినల్ విక్రయ పత్రం నెం. 2991/1960 తేది: 14-11-1960 మరియు రిజిస్ట్రరు వీలునామా డాక్యుమెంటు నెం.12/BK-III/2016 తేది: 10-2-2016 ర్లు డోర్ నెం.3-1-685, లక్ష్మీపురం, నెల్లూరు సిటీ నా ఇంటి వద్ద నుండి జెరాక్స్ కొరకు ఆటోలో తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిస్ట్రరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

మార్కాపురం హైమావతి
@ హేమావతి, భర్త భక్తవత్సలం,
డోర్ నెం.15, భీమన గార్డెన్ వీధి, ఆళ్వార్‌పేట,
తైనాంపేట, చెన్నై-18, తమిళనాడు.
సెల్: 8072173942